# <u>పత్రికా ప్రకటన</u>

తేది.05.01.2018.

## స్కూటర్ డిక్కీలో బ్యాగ్ దొంగిలించిన నిందితుడు అరెస్ట్

***అతని వద్దనుండి రూ.14 వేలు నగదు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్ఠమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.05.01.18న బీసెంట్ రోడ్డు తుమ్మిడీ బ్రదర్స్ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఒక వ్యక్తిని గమనించి అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు స్కూటర్ డిక్కీ తెరచి దానిలోని గల బ్యాగును దొంగిలించి మరయు దానిలోని ఎ.టి.ఎమ్ కార్డు సహాయంతో నగదును డ్రాచేసుకున్నట్లు వెల్లడి కావడంతో అతన్ని అరెస్ట్ చేసి, రూ.14 వేలు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో...విజయవాడ, ప్రసాదంపాడు ట్యాంక్ బజార్‌కు చెందిన మండల సుధాకర్ అలియాస్ సుధా (50) సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తాడు తను సంపాదించిన సంపాదన తన ఖర్చులకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో ప్రసాదం పాడులో ఒక ఇంటి ముందు పార్క్ చేసి ఒక మహిళ యాక్టివా బండిలో బ్యాగును పెట్టి వెళ్ళడం గమనించి పదకం ప్రకారం యాక్టివా బండి యొక్క డిక్కీని ఎవరూ చూడకుండా తెరచి దానిలోని గల బ్యాగును దొంగిలించి బ్యాగులో గల ఎ.టి.ఎమ్ కార్డు సహాయంతో నగదును డ్రాచేయడం జరిగింది.

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసు బృందాలు నగరంలో పటిష్ఠమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.05.01.18న బీసెంట్ రోడ్డు తుమ్మిడీ బ్రదర్స్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతన్న నిందితుడుని అరెస్ట్ చేసి, రూ.14 వేలు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--